క్లుప్తంగా

లేఖా రచనపై శిక్షణ



అవ్వాతాతలకు రాసిన లేఖలతో విద్యార్థులు

తిమ్మాపూర్: కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంగ్లిష్ టీచర్, రిసోర్స్ పర్సన్ కాసు మహేందర్‌రాజు సోమవారం లేఖారచనపై శిక్షణ ఇచ్చారు. మధ్యాహ్నం 'అవ్వాతాతలకు ఉత్తరం రాద్దాం రండి' కార్యక్రమంలో 25 మంది విద్యార్థులతో ఉత్తరాలు రాయించారు. మంగళవారం అవ్వాతాతల చిరునామాలకు పోస్టు చేయనున్నట్లు మహేందర్‌రాజు తెలిపారు. ఉత్తరాలు రాసిన విద్యార్థులకు ఈనెల 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రశంసాపత్రాలతోపాటు పుస్తకాలను బహుమతులుగా అందజేస్తామన్నారు. ఉత్తమ లేఖ రచన చేసిన ఇద్దరు విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.పర్శరాములు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రజిత, నిర్మల, సీమ, అంజమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకుంటే లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చని మెకానికల్ ఇంజినీరింగ్ అధిపతి, డీన్ డాక్టర్ ఎంవి సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎన్‌సీసీ శిక్షణ శిబిరంలో భాగంగా సోమవారం కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ కెప్టెన్ రవీంద్రబాబు ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అండ్ గోల్ సెట్టింగ్ అనే అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరిపూర్ణ వ్యక్తిత్వం కావాలంటే శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం మనిషికి ఎంతో అవసరమన్నారు. విద్యార్థి దశలోనే విద్యార్థులు తమ లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని, ప్రతి విద్యార్థి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

శంకరపట్నం: ఐదునెలల క్రితం పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కేశవపట్నం ఎస్సై రవి సోమవారం బాధితురాలికి అప్పగించారు. మండంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన ఎండీ.సహియా రూ.16,500 విలువ చేసే సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుంది. సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేసి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని బాధితురాలికి ఇచ్చారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



చొప్పదండిలో నివాళి అర్పిస్తున్న ఉద్యోగులు

చొప్పదండి: సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కుటుంబ పోషణ భారంగా మారినందున ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఇటీవల మృతి చెందిన ఎస్‌ఎస్‌ఏ(సమగ్ర శిక్ష అభియాన్) ఉద్యోగులకు సోమవారం భోజన విరామ సమయంలో నివాళి అర్పించారు.



హుజూరాబాద్: నివాళి అర్పిస్తున్న ఉద్యోగులు

హుజూరాబాద్: హుజూరాబాద్ మండల విద్యా వనరుల కేంద్రంలో మృతిచెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు సహచర ఉద్యోగులు నివాళి అర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే దశలవారీగా నిరసన, సమ్మెలు నిర్వహిస్తామన్నారు.

ఆయన నేత్రాలు సజీవం

వీణవంక: మండల కేంద్రానికి చెందిన ఐత సారంగపాణి(66)సోమవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, రేషన్ డీలర్ శ్రీధర్ నేత్ర దానం ఆవశ్యకత కుటుంబ సభ్యులకు వివరించారు. నేత్రదానానికి ఒప్పుకోవడంతో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌వీపీ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్రాలు సేకరించారు.

రిటైర్డ్ తహసీల్దార్ మృతి

మానకొండూర్: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ తహసీల్దార్ కొండ్ర పోచయ్య (87) సోమవారం మృతి చెందాడు. రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం ఇంటి వద్ద తుదిశ్వాస విడిచారు. పోచయ్య సేవలను గ్రామస్తులు గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టారు.

పరామర్శ

తిమ్మాపూర్: మండలంలోని పోరండ్లకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మామిడి మొగిలి కూతురు అఖిల ఇటీవల మృతిచెందారు. రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యుడు వొరగంటి ఆనంద్ సోమవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు.



మానకొండూర్‌లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు



జమ్మికుంట: అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ మాధవిలత

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ

జమ్మికుంట: మత్తుపదార్థాలకు యువత బానిస కావొద్దని జమ్మికుంట ఎక్సైజ్ సీఐ మాధవిలత అన్నారు. మండలంలోని కోరపల్లి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తుపదార్థలకు బానిసైతే ఆర్థిక, సామాజిక, మానసికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అలాంటి వాటికి యువత, విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఎక్సైజ్ ఎస్‌ఐ సౌమ్య, కానిస్టేబుళ్లు సాయికృష్ణరెడ్డి, విశ్వ, మహేశ్, రేణుక, ఫయాజ్, ఐలయ్య పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఉదయం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గూర్చి వివరించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు రంగనాథ శర్మ సూచించారు.

డ్రగ్స్ రహిత సమాజానికి కృషి

చొప్పదండి: విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, డ్రగ్స్ వైపు దృష్టి మళ్లితే జీవితం నాశనం అవుతుందని సైకియాట్రిస్ట్ ఎండీ డాక్టర్ పృథ్వీరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం యాంటీ డ్రగ్స్ నిషాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నేషనల్ హెల్త్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. మానసిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె.సబితా రాణి, అధ్యాపకులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

మానకొండూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయులు మాదక ద్రవ్యాల నిర్మూలనపై సోమవారం అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కు అలవాటు పడొద్దని, వాడటం, విక్రయించటం చట్టరీత్యా నేరమని, వాటితో కలిగే దుష్ఫలితాలను వివరించారు.

హుజూరాబాద్‌రూరల్: తపాలా కార్యాలయంలో ఆల్‌ఫోర్స్ స్కూల్‌విద్యార్థులతో తపాలా ఉద్యోగులు నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తపాలా అధికారులు మోహన్, మహేందర్, సిబ్బంది ఉన్నారు.

పాడి పశువుల పెంపకంతో లాభాలు

చొప్పదండి: పాడి పశువుల పెంపకానికి మహిళా సంఘాలకు బ్యాంకులు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని లాభాలు పొందాలని పశువైద్యాధికారి శశికాంత్‌రెడ్డి కోరారు. పట్టణంలోని రైతు వేదికలో సోమవారం నవ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్వశక్తి మహిళలకు పాడి పశువుల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెంపకంలో మెలకువలను పశువైద్యులు వివరించారు. ఐకేపీ ఏపీఎం నర్మద మాట్లాడుతూ.. మహిళా సంఘాలలోని సభ్యులకు బ్యాంకు, శ్రీనిధి ద్వారా పాడి పశువుల పెంపకానికి రుణాలు ఇవ్వడం జరుగుతోందని, ఇప్పటి వరకు 150 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ సాయి చరణ్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వీవోలు పాల్గొన్నారు.



చొప్పదండి: మాట్లాడుతున్న శశికాంత్ రెడ్డి

మానకొండూర్: మండల కేంద్రంలోని రైతువేదికలో పాడిపశువుల లబ్ధిదారులతో అధికారులు సమావేశం నిర్వహించి ఆవులు, గేదెల పెంపకంపై అవగాహన కల్పించారు. మండల పశువైద్యాధికారి అరవింద్‌రెడ్డి, సుస్మితారెడ్డి మాట్లాడుతూ.. పాడి పశువులు, మేలు జాతి గడ్డి, దూడల పెంపకం ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సీసీలు నిరంజన్ రెడ్డి, సంతోష్ కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సైదాపూర్: రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పాడి పశువుల పెంపకానికి స్వశక్తి సంఘాల మహిళలకు రుణాలు అందజేస్తుందని డీపీఎం వంగ రవీందర్ తెలిపారు. సోమవారం సైదాపూర్ రైతు వేదికలో స్వశక్తి మహిళలకు పాడి పశువుల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాడి పశువుల పెంపకంలో అనుభవం ఉన్న స్వశక్తి సంఘాల్లోని 150 మంది మహిళలను గుర్తించామన్నారు. ఆవులు, గేదెలకు ఒక్కో దానికి రూ. లక్ష వరకు బ్యాంకు రుణం ఇస్తుందని, కొనుగోలు చేసిన పశువు ట్రాన్స్‌పోర్టు, ఇన్సూరెన్సు చార్జీలు అందులోనే ఉంటాయని తెలిపారు. పశుగ్రాసం, దాణా, మినరల్ మిక్స్, గడ్డి విత్తనాలు కావాల్సిన వాళ్లు పశువైద్య కేంద్రంలో సంప్రదించాలని పశువైద్యాధికారి విజేందర్‌రావు కోరారు. తీసుకున్న రుణాలు నెలనెలా చెల్లించాలని బ్యాంకు మేనేజర్ అశ్విని తెలిపారు. కార్యక్రమంలో సంతోషిమాత మండల సమాఖ్య అధ్యక్షురాలు సమ్మె రజిత, సీసీలు దేవేందర్, రమేశ్, పర్శరాములు, శ్రీనివాస్, జమున, రంజిత్, రాజేశ్వరి, ఎస్‌ఎన్ మేనేజర్ దీప, ఏఈవో నిఖిల్‌కుమార్, వీవోఏలు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు

జమ్మికుంట: పట్టణంలోని సర్వే నంబర్లు 467, 629, 657, 887లలో ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ టీపీవోలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 467లో రూ.పదికోట్ల విలువ చేసే భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని ప్రహరీ నిర్మించారు. గతంలో ప్రభుత్వ భూమిగా ధర్మారం రెవెన్యూ పరిధిగా గుర్తించారని పక్కన ఉన్న 654 పట్టా భూమి ఉందని ప్రజలకు తెలిసిన విషయమే, గతంలో ప్రభుత్వ భూమిని ఒడ్డెర కులానికి కొంత కేటాయించగా, ఉపఎన్నికల్లో రూ.పదిలక్షల ప్రొసిడింగ్ ఇచ్చారన్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సర్వే చేసి ప్రభుత్వ, ప్రైవేటు భూమి ఎంత ఉందో తేల్చి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు కబ్జాను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇతర సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమి చెరువు, కుంట భూములను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో మున్సిపల్‌కు చెందిన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం చేస్తున్న గూడెపు వంశీకృష్ణ పై గతంలో 2024 జనవరి, ఫిబ్రవరిలో రెండుసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ గతంలో ఉన్న కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని హౌజింగ్‌బోర్డు కాలనీ మాజీ వార్డు సభ్యుడు తూడి రవిచందర్ బాబు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. సదరు వ్యక్తికి అక్రమంగా పర్మిషన్ ఇచ్చారని, నూతనంగా వచ్చిన కమిషనర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

గృహజ్యోతి అమలు చేయాలని..

రామడుగు: గృహజ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. లబ్ధిదారులు దరాఖస్తులు పట్టుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగాల్సిన పరిస్థితి వస్తుందని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, బొమ్మకంటి భాస్కరాచారి, మీసాల సునీల్, మెరుగుత వెంకటేశం, ఎడవెల్లి లక్ష్మీకాంతారెడ్డి, మునిగంటి శ్రీనివాసాచారి, కోటగిరి నరేంద్రాచారి, ఉప్పునూటి శేఖర్, మర్రి రాజయ్య పాల్గొన్నారు.

సంఘాలు-కమిటీలు

హుజూరాబాద్: హుజూరాబాద్ జామే మసీద్ ఈద్గా ఖబ్రస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు సోమవారం ఎన్నికల అధికారి మహమ్మద్ సలీం ఆధ్వర్యంలో జరిగాయి. పట్టణంలోని మజీదులకు సంబంధించిన ముస్లింలు పాల్గొని ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలలో హుజూరాబాద్ జామే మజీద్ ఈద్గా కబ్రస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడిగా ముజాహిద్ హుస్సేన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా హబీబ్, జనరల్ సెక్రటరీగా అబ్దుల్ రఫీ మున్ను, జాయింట్ సెక్రటరీ బాబా, తాజుద్దీన్ ఇర్ఫాన్, కోశాధికారిగా ముజాహిద్ ఖాన్, కార్యవర్గ సభ్యులుగా అంజద్, యాసిన్‌ఖాన్, ఫయాజుద్దీన్, జమీల్ అహ్మద్, సయ్యద్ ఎన్నికయ్యారు. రెండేళ్లు నూతన కార్యవర్గం కొనసాగుతుందని సలీం తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం ముస్లింల సంక్షేమం, మసీదుల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. హుజూరాబాద్ పట్టణ ముస్లిం ప్రజలు అందరూ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించినప్పుడే నూతన కార్యవర్గం పనిచేస్తుందన్నారు. సభ్యుల సలహాలు, కార్యవర్గ తీర్మానాలతో ముందుకు కొనసాగుతామని హుస్సేన్ తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్

చిగురుమామిడి: చిగురుమామిడి మండల పంచాయతీ కార్యదర్శుల సంక్షేమ సంఘం కార్యవర్గం సోమవారం నియామకమైంది. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా జి అజయ్-రేకొండ, ప్రధానకార్యదర్శిగా బి సంపత్-నవాబుపేట్, కోశాధికారిగా ఎస్ స్వర్ణలత -సీతారాంపూర్, ఉపాధ్యక్షులుగా కె. రమేశ్-చిగురుమామిడి, మౌనిక-ముదిమాణిక్యం, వై రమణారెడ్డి-బొమ్మనపల్లి, సహాయకార్యదర్శులుగా బి.అరుణ్-గునుకులపల్లి, పి. మంజుల సుందరగిరి, శ్రీలక్ష్మి-రామంచ ఎన్నికయ్యారని ఎంపీడీవో ఖాజామొయినోద్దీన్ తెలిపారు. మరో ఆరుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వివరించారు. అసోసియేట్ అధ్యక్షునిడిగా ఇనుగొండ వెంకటరమణారెడ్డి-ఇందుర్తి ఎన్నికయ్యారని, ఎన్నికల అధికారిగా తాను నిర్వహించానన్నారు.

పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా సహోదర్

సైదాపూర్: పీఆర్‌టీయూ సైదాపూర్ మండల అధ్యక్షుడిగా గడిపె సహోదర్‌ను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు జిల్లా అధ్యక్షుడు మునుకు తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి జయపాల్‌రెడ్డి సోమవారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా రమేశ్, అసోషియేట్ అధ్యక్షుడి జి. ప్రమోద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా చిగుర్ల రామలక్ష్మి, కార్యదర్శిగా కుమారస్వామి, టీ. రజిని ఎన్నికయ్యారని తెలిపారు. పీఆర్‌టీయూ కృషితోనే ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ, పాఠశాలల్లో పారిశుధ్య కార్మికుల ఏర్పాటు జీవోలు సాధ్యమయ్యాయని జిల్లా అధ్యక్షుడు మునుకు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా లింగారెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, దామోదర్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

క్రైం వార్తలు

కారును ఢీకొన్న డీజిల్ ట్యాంకర్

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామ శివారులో సోమవారం డీజిల్ ట్యాంకర్ కారును ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జయ్యింది. హన్మకొండకు చెందిన తక్కలపల్లి నితీశ్ కారులో కరీంనగర్ వెళ్తుండగా వెనకాల వస్తున్న డీజిల్ ట్యాంకర్ కారును ఢీకొంది. నితీశ్‌కు స్వల్పగాయాలయ్యాయి. ట్యాంకర్ డ్రైవర్ నాగరాజు నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. బ్లూకోల్ట్స్ పోలీసులు డీజిల్‌ట్యాంకర్, డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

లక్ష్మీదేవిపల్లిలో చోరీ

గంగాధర: మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన జనగామ విద్యాసాగర్‌రెడ్డి ఆదివారం ఇంటికి తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లాడు. సోమవారం ఉదయం వచ్చి చూడగా ఇంటి తలుపులు తీసి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని రూ.50 వేలు చోరీ చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చికెన్ సెంటర్లలో...

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం శివారులోని చికెన్‌సెంటర్లలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు...తాళాలు పగలగొట్టి ఓ చికెన్ సెంటర్‌లో రూ.5,000, మరో చికెన్ సెంటర్‌లో రూ.10,000 చోరీ చేశారని బాధితులు తిరుపతి, సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రవి తెలిపారు.

లింక్ క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకున్న యువకుడు

జమ్మికుంట: ఆన్‌లైన్ లింక్ క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకోగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ రవి తెలిపారు. మండలంలోని నాగంపేటకు చెందిన పంజాల తిరుపతి తన స్నేహితుడికి ఫోన్ పే ద్వారా కొంత డబ్బులు ట్రాన్‌జక్షన్ చేసే క్రమంలో కాలేదని అనుకున్నాడు. దీంతో ఆంధ్రాబ్యాంక్ కస్టమర్ కేర్‌కు ఫోన్‌చేశాడు. అడిగిన వివరాలన్నీ తెలపగా తిరుపతి అకౌంట్ నుంచి రూ.1,40,999 కట్ అయ్యాయి.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో సోమవారం ఇసుకట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీణవంక మండలం జంగంపల్లి మానేరువాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను మెట్‌పల్లి వద్ద పట్టుకొని ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్సై రవి తెలిపారు.

● గురుకుల విద్యాలయంలో స్వాగతోత్సవం

చొప్పదండి: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో సోమవారం స్వాగతోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి విద్యార్థులతో మాట్లాడుతూ ఏకాగ్రతతో విద్యలో రాణిస్తారని సందేశమిచ్చారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, ఇతర విద్యార్థులతో స్నేహ భావం అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. క్రమశిక్షణ అలవర్చుకొని ప్రణాళికా బద్ధంగా చదివి గురుకులానికి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అలివేలు, దీప్తి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

● ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

హుజూరాబాద్: హుజూరాబాద్‌లో సోమవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్ మాట్లాడుతూ.. బ్రిటీష్ చెర నుంచి మాతృభూమి విముక్తి 1936 ఆగస్టు 12న ఎఐఎస్‌ఎఫ్ ఆవిర్భావించి స్వాతంత్ర్య ఉద్యమంలో అసమాన పోరాటాలు చేసిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణ, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలు, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన జాతీయ విద్యార్థి సంఘం ఏఐఎస్‌ఎఫ్ ఒక్కటేనని అన్నారు.

జమ్మికుంట: పట్టణంలో ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భవ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు ముఖ్య అతిథిగా హాజరై ఏఐఎస్‌ఎఫ్‌జెండా ఆవిష్కరించి మాట్లాడారు.

శంకరపట్నం: మండలంలోని ముత్తారంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ జెండా ఆవిష్కరించారు.

ఉద్యోగ అవకాశాలు

చిగురుమామిడి: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో స్వీపర్, వాచ్‌మెన్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి కె. శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాచ్‌మెన్‌కు పదోతరగతి, స్వీపర్‌కు ఏడోతరగతి ఉత్తీర్ణులై, మండలానికి చెందినవారై ఉండాలన్నారు. 16వ తేదీ సాయంత్రంలోగా చిగురుమామిడి ఎంఆర్‌సీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. వాచ్‌మెన్, స్వీపర్ పోస్టులకు రూ.9,750 వేతనం ఉంటుందన్నారు. చిన్నములకనూర్‌లోని ఆదర్శపాఠశాలలో అసిస్టెంట్ కుక్‌కు మహిళా అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.6,500 వేతనం ఉంటుందని, ఏడోతరగతి ఉత్తీర్ణులై మండలానికి చెందినవారు 16 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సైదాపూర్: మండలంలోని ఆకునూర్ కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తులు ఎంఈవో కార్యాలయంలో సమర్పించాలన్నారు.

వీణవంక: మండల కేంద్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో హెడ్‌కుక్, అస్టిస్టెంట్ కుక్, కేర్ టేకర్, స్వీపర్, స్కావెంజర్ పోస్టులకు మండలానికి చెందిన మహిళలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హెడ్‌కుక్‌కు రూ.7,800 వేతనం, కేర్ టేకర్‌కు ఏదైన డిగ్రీతో పాటు బీఎడ్ లేదా టీటీసీ ఉండాలని 25-40 ఏళ్ల లోపు మహిళలు దరఖాస్తు చేసుకోవాలని, నెలకు రూ.12,500 జీతం ఉంటుందన్నారరు. వివరాలకు ఎమ్మార్సీని సంప్రదించాలని, దరఖాస్తులు 14వ తేదీలోపు అందజేయాలన్నారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి-కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్-కాజీపేట్-సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్-భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామొద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)- ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్-కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)- శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్(మంగళ, శుక్రవారాలు)- లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-నిజామొద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు



హైలెవల్ బ్రిడ్జి నిర్మించేవరకు తిప్పలే!

శంకరపట్నం: మండలంలోని అర్కండ్ల లోలెవల్ బ్రిడ్జిపై పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో వాహనాలు గట్టుకు చేరేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సోమవారం కన్నాపూర్ వైపు వెళ్లే ఓ కారు ముందుటైర్ పగుళ్లలో ఇరుక్కుపోయింది, డ్రైవర్ మరో వ్యక్తి సాయంతో పగుళ్లలో బండరాళ్లు వేసి కారును బయటకు తీశారు.

వాట్సప్ చేయండి.. మా ఫోన్ నంబర్ : 87901 44227

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

● చెక్కులు పంపిణీ

చిగురుమామిడి: కరీంనగర్ డైయిరీ పాడిరైతుల కుటుంబాలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు హుస్నాబాద్ పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ చింతపూల నాగయ్య తెలిపారు. సోమవారం పాడిరైతుల పిల్లలకు ఉపకార వేతనాలను అందించారు. నవాబుపేట్, రేకొండ, బొమ్మనపల్లి, కొండాపూర్, ఉల్లంపల్లితో పాటు మరో రెండు గ్రామాల్లో 193 మంది విద్యార్థులకు రూ.800 చొప్పున రూ.1.54 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఆడదూడల ప్రోత్సాహం కింద 94 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున రూ.47 వేలు, పశుగ్రాసం పెంపకం కోసం 25 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.మూడువేల చొప్పున రూ.75 వేలు అందించామన్నారు. ప్రతీ రైతు పశువులకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. అసిస్టెంట్ మేనేజర్ తిరుపతిరెడ్డి, రూట్ సూపర్‌వైజర్ సీతరవి, ఆయా గ్రామాల పాల సంఘాల అధ్యక్షులు ఠాకూర్ నరేందర్‌సింగ్, కంది శంకర్, రవీందర్‌రెడ్డి, రాజు, రాజిరెడ్డి, రవీందర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

● నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లి సబ్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నామని ఏఈ కుమారస్వామి తెలిపారు. విద్యుత్ బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్లు, తదితర సమస్యలపై నిర్వహించే సదస్సుకు ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ వేణుగోపాలచారి, ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, సభ్యులు నరేందర్ పాల్గొంటారని, రైతులు, వినియోగదారులు హాజరుకావాలని కోరారు.

● ఎలబోతారంలో వైద్య శిబిరం

సైదాపూర్: మండలంలోని ఎలబోతారంలో సోమవారం సైదాపూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో వృద్ధుల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, ఇతర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి ప్రవీణ్‌కుమార్, వైద్యురాలు కవిత, ఫార్మాసిస్టు రాజమణి, ధాయారీటా, స్వామి, ఆశా వర్కర్ అంజలి, గ్రామ సిబ్బంది ఉన్నారు.